# పరికరాలు-ఉపయోగాలు, అధ్యయన శాస్త్రాలు

## వివిధ అధ్యయన శాస్త్రాలు

| నెం. | శాస్త్రం | అధ్యయన విషయం |
|---|---|---|
| 1. | అకౌస్టిక్స్ | ధ్వని అధ్యయనం |
| 2. | అనాటమీ | మొక్కలు, జంతువులు మరియు మానవ శరీర నిర్మాణాలపై అధ్యయనం |
| 3. | ఆంత్రోపాలజీ | మానవునిలో భౌతిక, సాంస్కృతిక పరిణామాలపై అధ్యయనం |
| 4. | ఆర్బోరికల్చర్ | కూరగాయలు మరియు మొక్కల సాగుపై అధ్యయనం |
| 5. | ఆర్కియాలజీ | చారిత్రక పూర్వకాలం నాటి అంశాలపై అధ్యయనం |
| 6. | ఆస్ట్రాలజీ | వాస్తు అధ్యయన శాస్త్రం |
| 7. | ఆస్ట్రానమీ | ఖగోళ అధ్యయన శాస్త్రం |
| 8. | బ్యాక్టీరియాలజీ | బ్యాక్టీరియా అధ్యయన శాస్త్రం |
| 9. | కార్డియాలజీ | గుండెకు సంబంధించి వ్యాధులపై అధ్యయనం |
| 10. | కార్పోలజీ | విత్తనాలపై అధ్యయనం |
| 11. | సిటోలజీ (Cetology) | జల క్షీరదాల అధ్యయనం |
| 12. | క్రోనోలజీ | చారిత్రక వరుస క్రమాలపై అధ్యయనం |
| 13. | కాస్మాలజీ | విశ్వం యొక్క చరిత్ర, మూలం, స్వభావాలపై అధ్యయనం |
| 14. | క్రానియోలజీ | మెదడులోని ఎముకల గురించి అధ్యయనం |
| 15. | క్రిప్టోగ్రఫీ | రహస్య సంకేతాలతో కూడిన రాతలపై అధ్యయనం |
| 16. | క్రిమినాలజీ | నేరం మరియు నేరగాళ్ళపై అధ్యయనం |
| 17. | క్రయోజెనిక్స్ | చాలా అత్యల్ప ఉష్ణోగ్రతల ఉత్పత్తి, నియంత్రణ మొదలగు వాటిపై అధ్యయనం |
| 18. | సైటాలజీ | కణాల అధ్యయన శాస్త్రం |
| 19. | డాక్టిలోలజీ | వేలిముద్రల అధ్యయన శాస్త్రం |
| 20. | డాండ్రోలజీ | చెట్లపై అధ్యయన శాస్త్రం |
| 21. | ఎకాలజీ | జంతువులకు, వృక్షాలకు పరిసరాలతో గల సంబంధాలను అధ్యయనం చేసే శాస్త్రం |
| 22. | ఎంబ్రియోలజీ | పిండాభివృద్ధి అధ్యయన శాస్త్రం |
| 23. | ఎంటమోలజీ | కీటకాల అధ్యయనం |
| 24. | ఎపిగ్రఫీ | చారిత్రక కాలం నాటి శాసనాలలోని ప్రాచీన లిపిని అధ్యయనం చేయడం |
| 25. | ఎథ్నాలజీ | జాతుల పుట్టుక, పరిణామం గురించి అధ్యయనం చేయు శాస్త్రం |
| 26. | ఎటిమాలజీ | భాషలో పదాల ఆవిర్భావాన్ని అధ్యయనం చేసే శాస్త్రం |
| 27. | ఎథోలజీ | జంతువుల స్వభావ అధ్యయన శాస్త్రం |
| 28. | జెనెటిక్స్ | జన్యువుల అధ్యయన శాస్త్రం |
| 29. | జెరంటాలజీ | వృద్ధాప్యం, వృద్ధాప్య కాలంలో వచ్చే వ్యాధుల గురించి అధ్యయనం చేసే శాస్త్రం |
| 30. | గైనకాలజీ | స్త్రీ సంబంధ వ్యాధుల అధ్యయన శాస్త్రం |
| 31. | హెమటాలజీ | రక్తం, రక్తానికి సంబంధించిన వ్యాధుల అధ్యయనం |
| 32. | హెపటాలజీ | కాలేయం, దానికి సంబంధించిన వ్యాధుల అధ్యయనం |
| 33. | హెప్తాలజీ | కాలేయం, దాని విధులు, నిర్మాణం, దానికి సంబంధించిన వ్యాధులపై అధ్యయనం |
| 34. | హిస్టాలజీ | టిష్యూల (Tissue) అధ్యయనం |
| 35. | హార్టికల్చర్ | తోటల పెంపకానికి సంబంధించిన అధ్యయనం |
| 36. | హైడ్రోఫోనిక్స్ | నేల సహాయం లేకుండా మొక్కలను పెంచే వాటిపై అధ్యయనం |
| 37. | హిప్నాలజీ | నిద్రా అధ్యయన శాస్త్రం (Sleeping) |
| 38. | ఇక్తియోలజీ | చేపల అధ్యయన శాస్త్రం |
| 39. | ఇమ్యునోలజీ | శరీరంలో రోగ నిరోధక శక్తికి సంబంధించి అధ్యయనం చేయడం |
| 40. | లిథోలజీ | శిలా స్వభావాల అధ్యయనం |
| 41. | లెక్సికోగ్రఫీ | డిక్షనరీ (నిఘంటువుల) సంకలనం |
| 42. | మెటియొరాలజీ | వాతావరణ అధ్యయన శాస్త్రం |
| 43. | మెట్రోలజీ | తూనికలు మరియు కొలతల సాంకేతిక అధ్యయనం |
| 44. | మైకాలజీ | ఫంగస్ (బూజు) మరియు దీని నుంచి వచ్చే వ్యాధులపై అధ్యయనం చేయడం |
| 45. | నెఫ్రాలజీ | మూత్రపిండాల సంబంధ వ్యాధులపై అధ్యయనం |
| 46. | న్యూరాలజీ | నరాల (Nerves) సంబంధించిన వ్యాధుల అధ్యయనం |
| 47. | న్యూమరాలజీ | సంఖ్యలపై అధ్యయనం చేయడం |
| 48. | న్యూమిస్మ్యాటిక్స్ | నాణేలు మొదలగు వాటిపై అధ్యయనం చేయడం |
| 49. | ఒబ్స్టెట్రిక్స్ | గర్భధారణ, పిల్లలు పుట్టుక మొదలగు వాటిపై అధ్యయనం |
| 50. | ఓడెంటాలజీ | దంతాలకు సంబంధించిన వ్యాధులపై అధ్యయనం |
| 51. | అంకాలజీ | కణితి (Tumour) గడ్డ మొదలగు వాటిపై అధ్యయనం |
| 52. | ఆప్తాల్మాలజీ | కన్ను మరియు కంటికి సంబంధించిన వ్యాధులపై అధ్యయనం |
| 53. | ఓరాలజీ | పర్వతాల అధ్యయనం |
| 54. | ఆప్టిక్స్ | కాంతి అధ్యయనం |
| 55. | ఆర్నిథాలజీ | పక్షుల అధ్యయనం |
| 56. | ఆస్టియోలజీ | ఎముకల అధ్యయన శాస్త్రం |
| 57. | పాథాలజీ | వ్యాధుల అధ్యయన శాస్త్రం |
| 58. | పెడాలజీ | భూమి యొక్క పుట్టుక, స్వభావం, ధర్మాల అధ్యయన శాస్త్రం |
| 59. | పినాలజీ | జైళ్ళు, నేరగాళ్ళతో ఎలా మెలగడం వంటి వాటిపై అధ్యయనం |
| 60. | ఫైకాలజీ | ఆల్గేల అధ్యయన శాస్త్రం |

Scanned by TapScanner

| నెం. | శాస్త్రం | అధ్యయన విషయం |
|---|---|---|
| 61. | ఫొనెటిక్స్ | ధ్వని భాషా అధ్యయన శాస్త్రం |
| 62. | పోమాలజీ | పండ్లు మరియు పండ్ల తోటల పెంపకం |
| 63. | పొటమాలజీ | నదుల అధ్యయనం |
| 64. | సైకాలజీ | మానవుల మరియు జంతువుల స్వభావంపై అధ్యయనం చేయడం |
| 65. | రేడియోలజీ | రేడియో ధార్మికత మరియు X-కిరణాల అధ్యయనం |
| 66. | సిస్మోలజీ | భూకంపాల అధ్యయన శాస్త్రం |
| 67. | సెలివాలజీ | చంద్రుని పుట్టుక, స్వభావం మరియు కదలికలపై అధ్యయనం చేయడం |
| 68. | సెరికల్చర్ | పట్టుపురుగుల పెంపకం |
| 69. | సోషియాలజీ | సమాజ అధ్యయన శాస్త్రం |
| 70. | థియోలజీ | మతాలపై అధ్యయనం చేయడం |
| 71. | టాక్సికాలజీ | విషపదార్థాలపై అధ్యయనం చేయడం |
| 72. | వైరాలజీ | వైరస్‌ల అధ్యయనం |
| 73. | జువాలజీ | జంతువులపై అధ్యయనం చేయు శాస్త్రం |
| 74. | ట్రైకాలజీ | జుట్టు, కపాలంపై ఉన్న చర్మ సమస్య అధ్యయనం |
| 75. | పెడగాగి | బోధనా పద్ధతుల గురించి అధ్యయనం |
| 76. | డెమోగ్రఫీ | జనాభా లక్షణాలపై అధ్యయనం |
| 77. | యుజెనిక్స్ | మేలు రకమైన సంకరజాతుల ఉత్పత్తులపై అధ్యయనం |
| 78. | హైటోలజీ | వర్షపాతం గూర్చి అధ్యయనం |
| 79. | అగ్రోస్టాలజీ | గడ్డి అధ్యయనం |

Scanned by TapScanner

# నీతి ఆయోగ్

- ★ అరున్నర దశాబ్దాలుగా కొనసాగిన ప్రణాళిక సంఘం స్థానంలో 'నీతి ఆయోగ్'ను కేంద్ర ప్రభుత్వం 2015, జనవరి 1న ఏర్పాటు చేసింది.
- ★ **అమలు:** 2015, జనవరి 1
- ★ నినాదం: "సబ్ కా సాథ్ ... సబ్ కా వికాస్" (అందరితో కలిసి అందరి వికాసం)
- ★ **నీతి (NITI) అనగా** : నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా
- ★ నీతి ఆయోగ్ అధికారికంగా నడుపుతున్న వెబ్‌సైట్ - **"My Govgroup"**

## నిర్మాణం

- ★ నీతి ఆయోగ్ అధ్యక్షుడు- ప్రధానమంత్రి
- ★ ఉపాధ్యక్షుడు- ప్రధాని నియమిస్తాడు. (ఇతను కేంద్ర మంత్రి హోదా కలిగి ఉంటాడు.)
- ★ నీతి ఆయోగ్ పాలక మండలిలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు సభ్యులుగా ఉంటారు.
- ★ మొత్తం ఐదుగురు పూర్తిస్థాయి సభ్యులుంటారు. (వారిలో ఒకరిని ఇంకా ఎంపిక చేయాల్సి ఉంది)
- ★ ఇద్దరు పాక్షిక కాలస్థాయి (స్వల్పకాల) సభ్యులుంటారు. వారిని ఇంకా ఎంపిక చేయలేదు.
- ★ నలుగురు కేంద్ర మంత్రులు ఎక్స్ అఫీషియో సభ్యులుగా వ్యవహరిస్తారు.
- ★ మరో ముగ్గురు కేంద్ర మంత్రులు ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు.
- ★ అవసరాన్నిబట్టి నీతి ఆయోగ్‌కు సచివాలయాన్ని ఏర్పాటు చేస్తారు.

## లక్ష్యాలు-విధులు

- ★ రాష్ట్రాలు బలంగా ఉంటేనే బలమైన దేశం ఏర్పడుతుందనే లక్ష్యా నికి అనుగుణంగా కీలకమైన విధాన నిర్ణయాలకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వాలకు వ్యూహాత్మక, సాంకేతిక సలహాలను నీతి ఆయోగ్ అందిస్తుంది.
- ★ ఆ సూచనలు అందించే **"మేథో కూటమి"** (థింక్ ట్యాంక్)గా అది రూపుదిద్దు కుంటుంది.
- ★ గ్రామ స్థాయి నుంచి విశ్వసనీయ ప్రణాళికలను రూపొందింపజేసే యంత్రాంగాన్ని తీర్చిదిద్దుతుంది. వాటి అమలు తీరును పర్యవేక్షిస్తుంది.
- ★ ఆర్థిక పురోగతినుంచి తగినంత లబ్ధి పొందలేకపోతున్న సామాజిక వర్గాలపై ప్రత్యేక దృష్టి సారించింది.
- ★ ఆర్థికాంశాలతోపాటు జాతీయ, అంతర్జాతీయ ప్రాధాన్యమున్న విష యాల్లో విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నీతి ఆయోగ్ సహకరించి మార్గనిర్దేశం చేస్తుంది.
- ★ సమయానుకూలమైన వ్యూహాత్మక, సాంకేతిక సలహాలు ఇస్తుంది.

## నీతి ఆయోగ్‌కు సంబంధించి ఇతర ముఖ్యాంశాలు

- ★ నీతి ఆయోగ్ మొట్టమొదటి అధ్యక్షుడు- **నరేంద్ర మోదీ**
- ★ నీతి ఆయోగ్ మొట్టమొదటి ఉపాధ్యక్షుడు- **అరవింద్ పనగారియా**
- ★ నీతి ఆయోగ్ ప్రస్తుత ఉపాధ్యక్షుడు - **రాజీవ్‌కుమార్**
- ★ నీతి ఆయోగ్ మొట్టమొదటి సీఈవో- **సింధుశ్రీ ఖుల్లర్**
- ★ నీతి ఆయోగ్ ప్రస్తుత సీఈవో - **అమితాబ్ కాంత్**

Scanned by TapScanner

# ఐక్యరాజ్య సమితి




యునైటెడ్ నేషన్స్ అనే పదాన్ని 1942లో అప్పటి అమెరికా అధ్యక్షుడైన **ఫ్రాంక్లిన్ డి.రూజ్‌వెల్ట్** సూచించారు. ఏప్రిల్ 25-జూన్ 26, 1945 వరకు శాన్‌ఫ్రాన్సిస్కోలో 50 దేశాలు సమావేశమై యుఎన్ చార్టర్‌ను రూపొందించాయి. చార్టర్‌పై 50 దేశాలు జూన్ 26, 1945 నాడు సంతకాలు చేశాయి. 1945లోనే భారత్ కూడా సభ్యత్వం పొందింది. శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో పాల్గొనని పోలెండ్ దేశం చార్టర్‌పై సంతకం చేసి 51వ సభ్యదేశంగా అవతరించింది. 2011లో **దక్షిణ సూడాన్ 193వ** దేశంగా చేరింది.

- **అధికార భాషలు: అరబిక్, చైనీస్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్**
- **ప్రధాన అంగాలు:** జనరల్ అసెంబ్లీ, సెక్రటేరియట్, సెక్యూరిటీ కౌన్సిల్, ట్రస్టీషిప్ కౌన్సిల్, ఎకనామిక్ అండ్ సోషల్ కౌన్సిల్, ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్
- **ప్రధాన కార్యాలయం:** న్యూయార్క్ (అమెరికా)
- **సభ్యుల సంఖ్య:** 193

1. **సాధారణ సభ (జనరల్ అసెంబ్లీ):** ఐక్యరాజ్యసమితిలోని సభ్యదేశాలన్నీ జనరల్ అసెంబ్లీలో సభ్యులుగా వ్యవహరిస్తాయి. ప్రతి సభ్యదేశానికి ఒక ఓటు ఉంటుంది. అయితే ఐదుగురు ప్రతినిధులను సభకు పంపవచ్చు. సాధారణ సభ సంవత్సరానికొకసారైనా సమావేశమవ్వాలి. సాధారణ సభ అధ్యక్ష, ఉపాధ్యక్షుల పదవీకాలం ఒక సంవత్సరం. **జనరల్ అసెంబ్లీకి అధ్యక్షత వహించిన తొలి భారతీయ మహిళ విజయలక్ష్మీ పండిట్.**

2. **భద్రతా మండలి (సెక్యూరిటీ కౌన్సిల్): సభ్య దేశాల సంఖ్య - 15, శాశ్వత సభ్యదేశాలు-5, తాత్కాలిక సభ్యదేశాలు- 10.** తాత్కాలిక సభ్యదేశాలు రెండేళ్ల కాలానికి సాధారణ సభచే 2/3 వంతు మెజారిటీతో ఎన్నికవుతాయి. శాశ్వత సభ్యదేశాలకు వీటో అధికారముంటుంది. మొత్తం ఏడు సార్లు భారత్ భద్రతా మండలిలో తాత్కాలిక సభ్యదేశంగా ఎన్నికయింది.
   - **శాశ్వత సభ్యదేశాలు: చైనా, ఫ్రాన్స్, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా**

3. **ఆర్థిక మరియు సామాజిక మండలి (ఎకనామిక్ అండ్ సోషల్ కౌన్సిల్ - ECOSOC):** ఆర్థిక మరియు సామాజిక మండలి సాధారణ సభ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, విద్య, ఆరోగ్య రంగాలకు సంబంధించిన అంశాలలో సమన్వయం కొరకు కృషి చేస్తుంది. సాధారణ సభ చేత మూడేళ్లకాలానికి 2/3 వంతు మెజారిటీతో సభ్యదేశాలు ఎన్నికవుతాయి. 1/3వంతు దేశాలు ప్రతిఏటా పదవీ విరమణ చేస్తాయి. ప్రతి సభ్యదేశానికి ఒక ఓటు ఉంటుంది. సభకు హాజరైన సభ్యదేశాలు మెజారిటీ ఓటింగ్ పద్ధతిన నిర్ణయాలు తీసుకుంటాయి.
   - **సభ్య దేశాల సంఖ్య: 54**

4. **ధర్మకర్తృత్వ మండలి (ట్రస్టీషిప్ కౌన్సిల్):** ఇతర దేశాల పాలన కింద కొనసాగిన భూభాగాల ప్రయోజనాలను కాపాడుట ఈ మండలి ముఖ్యోద్దేశం. వాటికి స్వాతంత్ర్యం కల్పించుట లేదా స్వపరిపాలనకు రంగం సిద్ధం చేయుటకు ఈ మండలి కృషి చేస్తుంది.
   - **సభ్యదేశాలు:** చైనా, ఫ్రాన్స్, రష్యా, బ్రిటన్, అమెరికా

5. **అంతర్జాతీయ న్యాయస్థానం (ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్):** అంతర్జాతీయ న్యాయస్థానం ఒక అంతర్జాతీయ ఒప్పందం ద్వారా ఏర్పడింది. అంతర్జాతీయ న్యాయస్థాన చట్టం యుఎన్ చార్టర్‌లో భాగం. వివిధ దేశాల మధ్య తలెత్తే తగాదాలు, అధికారిక అంతర్జాతీయ సంస్థలు సమర్పించే న్యాయపరమైన ప్రశ్నలకు సలహాలనివ్వడం ఈ న్యాయస్థానం ముఖ్య విధులు. అంతర్జాతీయ న్యాయస్థానం వివిధ దేశాలకు చెందిన 15 **మంది న్యాయమూర్తులను కలిగి ఉంటుంది.** ఈ న్యాయమూర్తులు 9 **ఏళ్ల** పదవీ కాలానికిగాను సాధారణ సభ మరియు భద్రతామండలిచే ఎన్నికవుతారు. 1/3 **వంతు న్యాయమూర్తులు మూడేళ్లకోసారి పదవీ విరమణ చేస్తారు.**
   - అంతర్జాతీయ న్యాయస్థానంలో పనిచేసిన భారతీయులు - **బి.ఎన్.రావు, నాగేందర్ సింగ్ మరియు ఆర్.ఎస్.పాఠక్, దల్వీర్ బండారి**
   - అంతర్జాతీయ న్యాయస్థానానికి ఎన్నికయిన మొదటి మహిళా అధ్యక్షురాలు **రోజాలిన్ హిగ్గిన్స్.**
   - **అధికార భాషలు:** ఇంగ్లీష్ మరియు ఫ్రెంచ్
   - **ప్రధాన కార్యాలయం:** ది హేగ్ (నెదర్లాండ్స్).


6. **సచివాలయం (సెక్రటేరియట్):** సచివాలయం ఐక్యరాజ్యసమితి ఇతర అంగాలకు సంబంధించిన అంశాలను పర్యవేక్షిస్తుంది. సచివాలయ అధిపతైన సెక్రటరీ జనరల్‌ను సాధారణ సభ భద్రతా మండలి సిఫార్సుపై నియమిస్తుంది. సెక్రటరీ జనరల్ పదవీకాలం 5 సంవత్సరాలు. సాధారణ సభ ఏర్పర్చిన నియమ నిబంధనల మేరకు సెక్రటరీ జనరల్ అంతర్జాతీయ సిబ్బందిని నియమిస్తాడు. 1998 నుండి డిప్యూటీ సెక్రటరీ జనరల్ పదవిని సృష్టించారు. తొలి డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా కెనడాకు చెందిన లూయిస్ ఫ్రిచెట్టి ఎన్నికైంది.
   - **ప్రధాన కార్యాలయం:** న్యూయార్క్.

## ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్‌లు

| పేరు | దేశం | కాలం |
|---|---|---|
| 1. ట్రిగ్వేలి | నార్వే | 1946-1953 |
| 2. డాగ్ హమ్మర్ షీల్డ్ (విమాన ప్రమాదంలో మరణించారు) | స్వీడన్ | 1953-1961 |
| 3. యుథాంట్ | మియన్మార్ | 1961-1971 |
| 4. కుర్టు వాల్డీమ్ | ఆస్ట్రియా | 1972-1982 |
| 5. జేవియర్ పెరెజ్ డిక్యులర్ | పెరూ | 1982-1992 |
| 6. బౌత్రోస్ బౌత్రోస్ ఘలి | ఈజిప్ట్ | 1992-1997 |
| 7. కోఫీ అన్నన్ | ఘనా | 1997-2006 |
| 8. బాన్-కి-మూన్ | దక్షిణ కొరియా | 2007-2016 |
| 9. **ఆంటోనియో గటెర్స్** | **పోర్చుగల్** | 2017-...... |


Scanned by TapScanner

# ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థలు

| సంస్థ పేరు | స్థాపించిన సం॥ | ప్రధాన కార్యాలయం | ఉద్దేశ్యం |
|---|---|---|---|
| 1. ఐక్యరాజ్య సమితి విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ - యునెస్కో(UNESCO) | 1946 | పారిస్ | విద్య, సైన్స్, సమాచార ప్రసారాలు, సాంస్కృతిక రంగాలలో సహకరించుట ద్వారా శాంతి భద్రతల పరిరక్షణకు తోడ్పాటునందిస్తోంది. |
| 2. విశ్వ తపాల సంఘం (యూనివర్సల్ పోస్టల్ యూనియన్) - UPU | 1948 | బెర్న్ | పరస్పరం మెయిల్స్ పంపించు కొనుట తపాల సేవలను విస్తృతం చేయడం ద్వారా దేశాల మధ్య సరిహద్దులను చెరిపివేయుట. |
| 3. ప్రపంచ ఆరోగ్య సంస్థ - WHO | 1948 | జెనీవా | అన్ని వర్గాల ప్రజలకు అత్యుత్తమ ఆరోగ్య సదుపాయాలు కల్పించుట. ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను ఏప్రిల్ 7 న జరుపుకుంటాం. |
| 4. ప్రపంచ వాతావరణ సంస్థ (వరల్డ్ మెటీయరలాజికల్ ఆర్గనైజేషన్) - WMO | 1950 | జెనీవా | వాతావరణ కార్యక్రమాలను సమన్వయపరచడం, వాటి స్థాయిని పెంచుటకు అవసరమైన సహాయం చేయటం, దేశాల మధ్య వాతావరణ సమాచార బదిలీకి రంగం సిద్ధం చేయడం. |
| 5. ఐక్యరాజ్య సమితి పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్) - UNIDO | 1966 | వియన్నా | పారిశ్రామికాభివృద్ధిని పెంపొందింపచేయడం. |
| 6. ఆహార, వ్యవసాయ సంస్థ - FAO | 1945 | రోమ్ | పౌష్టికాహార మరియు జీవన ప్రమాణాల స్థాయిలను పెంచడం, అన్ని ఆహార వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడులను మరియు పంపిణీ రంగాలను అభివృద్ధి పరచడం. |
| 7. ప్రపంచ వాణిజ్య సంస్థ - WTO   | 1995 | జెనీవా | ప్రపంచ దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో 1948లో GATT (General Agreement on Tariff & Trade) ఏర్పడింది. 1995 జనవరి 1న GATT స్థానంలో WTO ను ఏర్పాటు చేశారు. |
| 8. ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనేజేషన్ - IMO | 1948 | లండన్ | జల సంబంధ కార్యక్రమాల్లో అంతర్జాతీయ అవగాహన పెంపొందించడం |
| 9. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ - IAEA | 1957 | వియన్నా | అణుశక్తిని శాంతియుత ప్రయోజనాల కొరకు వినియోగించేటట్లు చేయడం దీని లక్ష్యం. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధించడంలో చేసిన కృషికిగాను IAEA కు, మాజీ అధ్యక్షుడు మహ్మద్ అల్‌బరాదికి 2005 సంవత్సరానికి నోబెల్ బహుమతి లభించింది. |
| 10. ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీ కన్‌స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్-IBRD(దీనినే ప్రపంచబ్యాంక్ అని కూడా అంటారు) | 1945 | వాషింగ్టన్ | ప్రపంచ ఆర్థికాభివృద్ధి, వాణిజ్యం కోసం పెట్టుబడులు సేకరించి, కేటాయించడం. |
| 11. ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్- IDA | 1960 | వాషింగ్టన్ | తేలికపాటి రుణాలు మంజూరు చేయడం ద్వారా తక్కువ అభివృద్ధి చెందిన సభ్య దేశాల ఆర్థికాభివృద్ధికి సహకరించడం. |
| 12. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ | 1947 | మాంట్రియల్ (కెనడా) | ఎయిర్ నావిగేషన్, రవాణాలో సహకారం పెంపొందింపచేయడం. |

Scanned by TapScanner

# ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థలు

| సంస్థ పేరు | స్థాపించిన సం॥ | ప్రధాన కార్యాలయం | ఉద్దేశ్యం |
|---|---|---|---|
| 13. అంతర్జాతీయ వ్యవసాయ అభివృద్ధి నిధి-IFAD (ఇంటర్నేషనల్ ఫండ్ ఫర్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్) | 1977 | రోమ్ | అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆహార ఉత్పత్తి, నిల్వలు, పంపిణీని పెంపొందించేందుకుద్దేశించిన ప్రాజెక్టులకు పెట్టుబడులనందించడం. |
| 14. అంతర్జాతీయ కార్మిక సంస్థ - ILO (ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్) | 1919/1946 | జెనీవా | పూర్తి ఉపాధి అవకాశాలను కల్పించుటకు అంతర్జాతీయంగా ప్రోత్సాహాన్ని అందించడం, కార్మికుల స్థితిగతులను, వారి జీవన ప్రమాణాలను పెంపొందించడం. |
| 15. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ - IMF | 1945/1947 | వాషింగ్టన్ | అంతర్జాతీయ ద్రవ్య మరియు ఆర్థిక స్థిరత్వం, వాణిజ్య విస్తరణకు ఆర్థిక తోడ్పాటు, అంతర్జాతీయ వాణిజ్యాభివృద్ధితో పాటు ఉత్తమ ఉపాధి అవకాశాలను మరియు వాస్తవ ఆదాయాన్ని పెంపొందించడం. |
| 16. ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పోరేషన్ - IFC | 1955/1957 | వాషింగ్టన్ | ఉత్పాదక ప్రైవేట్ సంస్థల అభివృద్ధికి సహకరించడం ద్వారా ఆర్థికాభివృద్ధికి దోహదం చేయడం. |
| 17. ఐక్యరాజ్యసమితి విశ్వవిద్యాలయం | 1972 | టోక్యో | శాంతి, గ్లోబల్ ఎకానమీ, పోషకాహారం, మానవ, సాంఘికాభివృద్ధి బయోటెక్నాలజీ మొదలగు విషయాలలో పరిశోధన నిర్వహిస్తుంది. |
| 18. యు.ఎన్. ఇన్‌స్టిట్యూట్ ఫర్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ - UNITAR | 1963 | జెనీవా | ఐక్యరాజ్యసమితి కార్యక్రమాలను అమలుచేస్తున్న దేశాల అధికారాలకు, సమితి సిబ్బందికి శిక్షణ నివ్వడం. |
| 19. యూనివర్సిటీ ఫర్ పీస్  | 1980 | కోస్టారికా | ఈ విశ్వవిద్యాలయం, నిరాయుధీకరణం, మధ్యవర్తిత్వం, తగాదాలను తీర్చడం, పర్యావరణ సంరక్షణ, అంతర్జాతీయ - సంబంధాలు, శాంతి, విద్య మరియు మానవ హక్కులు మొదలగు అంశాలపై పరిశోధనలను నిర్వహిస్తుంది. |
| 20. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మాదక ద్రవ్య నిరోధక కార్యక్రమం- UNDICP | 1991 | వియన్నా | మాదకద్రవ్యాల వాడకాన్ని, వ్యాపారాన్ని అంతర్జాతీయంగా ఎదుర్కోవడం. |

# ఐక్యరాజ్యసమితి అభివృద్ధి సంస్థలు

1. **ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ బాలల నిధి-UNICEF (1946)- న్యూయార్క్:** అభివృద్ధి చెందుతున్న దేశాలలో బాలలు మరియు వారి తల్లుల జీవన ప్రమాణాలను పెంచడాన్ని ఈ నిధి లక్ష్యంగా పెట్టుకున్నది. యునిసెఫ్ తన సేవలకుగాను 1965లో నోబెల్ శాంతి బహుమతి పొందింది.
2. **ఐక్యరాజ్య సమితి శరణార్థుల హైకమిషనర్-UNHCR (యునైటెడ్ నేషన్స్ హై కమిషనర్ ఫర్ రెఫ్యూజీస్) (1951)-జెనీవా:** శరణార్థులకు రక్షణ కల్పించడం, అత్యవసర సహాయం అందించడం, పునరావాసం కల్పించడం మరియు శరణార్థుల సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనుట. యు.ఎన్.హెచ్.సి.ఆర్ 1955, 1981లలో తన సేవలకుగాను నోబెల్ బహుమతిని పొందింది.
3. **యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్-UNCTAD (1964)-జెనీవా:** అంతర్జాతీయ వాణిజ్యాన్ని ప్రోత్సహించడం, అభివృద్ధి చెందని దేశాలలో త్వరితగతిన ఆర్థికాభివృద్ధికి కృషి చేయడం, వాణిజ్యాభివృద్ధికి సంబంధించి ఐక్యరాజ్యసమితి యొక్క వివిధ సంస్థలను పరిశీలించి సమన్వయపరచడం ప్రభుత్వాల యొక్క వాణిజ్యాభివృద్ధి విధానాలను మరియు ప్రాంతీయ ఆర్థిక సంస్థలను సమన్వయపరచడం.
4. **ఐక్యరాజ్య సమితి జనాభా కార్యకలాపాల నిధి (యునైటెడ్ నేషన్స్ ఫండ్ ఫర్ పాపులేషన్ యాక్టివిటీస్)-UNFPA (1967)-న్యూయార్క్:** అభివృద్ధి చెందుతున్న దేశాలలో జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలను తెలియజేయడం, జనాభాను అరికట్టుటకు తగిన చర్యలు చేపట్టడం, కుటుంబ నియంత్రణా కార్యక్రమాలకు తగిన నిధులను అందజేయడం.
5. **ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం) - UNDP (1965)-న్యూయార్క్:** వైజ్ఞానిక, పూర్వ పెట్టుబడుల సహకారానికి సంబంధించిన అతిపెద్ద బహుళ సంస్థ. ఐక్యరాజ్య సమితి వైజ్ఞానిక కార్యక్రమాలకు కావల్సిన నిధులను సమకూరుస్తుంది.
6. **ఐక్యరాజ్య సమితి పర్యావరణ కార్యక్రమం (యునైటెడ్ నేషన్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రాం)-UNEP (1972)-నైరోబి (కెన్యా):** మానవ పర్యావరణానికి సంబంధించిన అన్ని విషయాలలో అంతర్జాతీయ సహకారం, పర్యావరణ సమస్యలపై ప్రభుత్వాలు ఆలోచించేలా చేయడం.

Scanned by TapScanner